

# దేడ్‌లాఖ్ పక్కా



8 లో




# మనం మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం | 11 | నవంబర్ | 2023 | పేజీలు : 9


## ప్రజా సమస్యలు పట్టని బిఆర్ఎస్ ప్రభుత్వం

- 'ప్రసాద్' స్కీమ్ కింద కూడవెల్లికి రూ.10 కోట్ల నిధులు
- బిఆర్ఎస్‌కు అవకాశమిస్తే ఏమీ చేయలేదు
- దుబ్బాక బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు

6 లో

# జోర్దార్‌గా 'దూది' నామినేషన్

- జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ
- హాజరైన ఎమ్మెల్యే రఘునందన్‌రావు



సిద్దిపేట, నవంబర్ 10, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా దూది శ్రీకాంత్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమం జోర్దార్‌గా సాగింది. విద్యార్థి సంఘం, యువమోర్చ, ప్రస్తుతం బీజేపి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న దూది శ్రీకాంత్‌రెడ్డికే అధిష్టానం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో దూది శ్రీకాంత్‌రెడ్డి నామినేషన్ అట్టహాసంగా కొనసాగింది. పూర్వపు ఏబివిపి, యువమోర్చ ప్రతినిధులతో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ

మిగతా 2లో..



## నాకు రాజకీయ భిక్షపెట్టింది మీరే

- మరోసారి మనస్ఫూర్తిగా దీవించండి
- మీ ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి ఎదిగా
- జాతీయ స్థాయి అవార్డులను తీసుకొచ్చా
- ఇంకా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నా
- హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్ విజ్ఞప్తి

7 లో

# బీసీని సీఎంగా ప్రకటించింది బీజేపీనే

- బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్నటికి ప్రకటించవు
- ఆ రెండింటికి కుటుంబ పాలనే ముఖ్యం
- బొమ్మ వెంకన్న తనయుడిగా అవకాశమివ్వండి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే అమ్ముడు పోతారు
- ఎమ్మెల్యేకు ఈ ప్రాంతం పై ప్రేమ లేదు
- హుస్నాబాద్ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



హుస్నాబాద్,నవంబర్ 10,(మనం న్యూస్)ః బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుటుంబ పార్టీలని..వాటికి కుటుంబ పాలన, అవినీతి తప్ప బీసీల గోస పట్టదని హుస్నాబాద్ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. హుస్నాబాద్ బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి శుక్రవారం హుస్నాబాద్ ఐఓసి కార్యాలయంలో నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెన్‌షాలోమ్‌కు అందజేసారు. ఆనంతరం పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా మిగతా 2లో..

## ప్రజలను మోసం చేస్తున్న బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు

### -బిఆర్ఎస్ జిల్లా నాయకులు గొల్ల రాములు



మిరుదొడ్డి, నవంబర్ 10, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బిఆర్ఎస్ జిల్లా నాయకులు గొల్ల రాములు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మళ్లీ ప్రజలను మోసం చేయడానికి ప్రజల్లో తిరుగుతున్నాడన్నారు. బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. గత ప్రభుత్వాలలో జరగని అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి చెందిందన్నారు. కాబట్టిప్రజలు ఆలోచించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

## బీజేపి అభ్యర్థిగా పులిమామిడి రాజు



సంగారెడ్డి, నవంబర్ 10, మనం న్యూస్ః సంగారెడ్డి బీజేపి అభ్యర్థిగా పులిమామిడి రాజును గురువారం పార్టీ అధిష్టానం ప్రకటించింది. పార్టీ టికెట్ కోసం ఇద్దరు అభ్యర్థులు ప్రయత్నించగా చివరగా పులిమామిడి రాజు వైపు అధిష్టానం మొగ్గు చూపింది. టికెట్ ఆశించిన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాజేశ్వర్‌రావు దేశ్‌పాండేకు నిరాశే ఎదురైంది.

# జోర్దార్‌గా 'దూది' నామినేషన్

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించి తన సత్తా చాటుకున్నారు దూది శ్రీకాంత్‌రెడ్డి. నాల్గవ విడత లిస్టులో దూది అభ్యర్థిత్వం ఖరారైనప్పటికీ తక్కువ సమయంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడంలో అత్యంత సక్సెస్ అయ్యారనే చెప్పవచ్చు. స్థానిక విద్యాభ్యాసం, సౌమ్యుడిగా పేరున్న దూది శ్రీకాంత్‌రెడ్డి నామినేషన్‌కు స్వచ్ఛందంగా తరలివచ్చిన యువకులతో సిద్దిపేట జిల్లా కేంద్ర పట్టణ వీధులు కాషాయమయమయ్యాయి. హౌజింగ్‌బోర్డు చౌరస్తా నుండి మొదలైన ర్యాలీ పాత బస్టాండ్, నర్సాపూర్ చౌరస్తా, లాల్ కమాన్, శివాజీ చౌక్‌ల మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు సాగింది. భారత్ మాతా కీ జై... జై శ్రీరామ్ నినాదాల హోరులో శ్రీకాంత్‌రెడ్డి నామినేషన్ ర్యాలీ జరగింది. నామినేషన్ కార్యక్రమానికి దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు, సిద్దిపేట ఇంచార్జ్ నాయిని నరోత్తంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్, కొత్తపల్లి వేణుగోపాల్, జిల్లా యువమోర్చ అధ్యక్షులు విభీషణ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్, నాయకులు తొడుపునూరి వెంకటేశం, నవీన్‌రెడ్డి, దినేష్ పటేల్, దాబా నరేష్‌లు హాజరయ్యారు.

### కార్యకర్తకు టికెట్ ఇచ్చే పార్టీ బీజేపి

నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘునందన్‌రావు మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తకు స్థానం ఉన్నది కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమే అన్నారు. గతంలో కౌన్సిలర్‌గా పోటీ చేసిన వారు, ప్రస్తుతం నాయకులుగా కొనసాగుతున్న వారంతా కార్యకర్తలు మాత్రమేనని, నిఖాస్సైన కార్యకర్తగా పేరున్న దూది శ్రీకాంత్‌రెడ్డికి బీజేపి అధిష్టానం అభ్యర్థిగా అవకాశం ఇచ్చిందన్నారు. సిద్దిపేటలో మాత్రం మామ పోతే అల్లుడు, అల్లుడు పోతే కొడుకు బిఆర్ఎస్‌లో వారసత్వ రాజకీయం కొనసాగే అవకాశం ఉందని, మార్చాల్సిన అవసరం ఉందన్నారు. మాయలమరాటీ చందంగా సిద్దిపేటలో అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల అవినీతి జరుగుతుందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే, ఎవరైనా పోటీ చేస్తే వారిపై అక్రమ కేసులు బనాయించడం, ఆర్థికంగా






బలపడనీయకుండా చేయడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలతో హరీష్‌రావు ఇక్కడ నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తున్నాడన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసే పార్టీ బీజేపి మాత్రమేనని, ఈసారి ప్రజలు బీజేపిని ఆశీర్వదిస్తారని ప్రగాఢంగా నమ్ముతున్నానన్నారు. సిద్దిపేటలో హరీష్‌రావు మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ మున్సిపల్ ఛైర్మన్‌గా, పోలీస్ అధికారిగా, తహసీల్దార్‌గా, చివరికి జర్నలిస్టులు ఏం రాయాలో కూడా స్క్రిప్టును పంపించే స్థాయికి దిగజారాడని, ప్రజాస్వామ్య పరిరక్షణకు మీడియా ఇప్పటికైనా సహజసిద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. దుబ్బాకలో మంత్రి కారుకూతలకు, అహంకారపూరిత మాటలకు ఏ విధంగా చెక్ పెట్టారో, సిద్దిపేటలోనూ అందరూ ఒక్కటై శ్రీకాంత్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు.

### -అహంకారానికి, ఆత్మగౌరవానికి పోటీ
### -దూది శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేటలో జరుగుతున్న పోరాటం అహంకారానికి, ఆత్మగౌరవానికి మధ్య పోరాటమని బీజేపి అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. అవినీతితో కోట్లకు కోట్లు సంపాదించిన బలవంతుడికి నిఖాస్సైన కార్యకర్తకు మధ్య జరుగుతున్న పోరాటంలో ప్రజలంతా అండగా నిలవాలన్నారు. వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతున్న... కట్టుకున్న ఇల్లు అమ్ముకొని ఎన్నికల్లో పోటీ చేస్తున్నా... నాకు కనీసం వంద గజాల ప్లాటు కూడా లేదు. అమ్ముడుపోయాడంటూ చేస్తున్న ప్రచారాలన్నీ వందశాతం అబద్ధం. మీరే నా బలగం, మీరే నా బలం అన్నారు. ప్రజలకు మద్ధతుగా పోరాడినందుకు 48 అక్రమ కేసులు పెట్టారు. అయినా ఏ రోజూ భయపడలే. మీరందరున్నారనే ధైర్యమే ముందుకు నడిపిస్తుంది. అవకాశమివ్వండి అంటూ కోరారు.

### -బీజేపిలో చేరిన మాజీ కౌన్సిలర్

దూది శ్రీకాంత్‌రెడ్డి నామినేషన్ ర్యాలీ సందర్భంగా గతంలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌గా కొనసాగిన బాసంగారి వెంకట్ దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు ఆధ్వర్యంలో తిరిగి బీజేపి తీర్థం పుచ్చుకున్నారు.

# బీసీని సీఎంగా ప్రకటించింది బిజేపినే

మొదటి పేజీ తరువాయి..

నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ రాజకీయాల్లోనే కాదు ఏ రంగంలోనూ బీసీలకు ఆ పార్టీలు అవకాశం కల్పించవని, బీసీలంటే వాటికి చిన్నచూపని ఆయన మండిపడ్డారు. బీసీని సీఎం చేసేది బీజేపీ మాత్రమేనని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్నటికీ బీసీని సీఎం చేయవని వాళ్ల వాళ్ల కుటుంబ సభ్యులకే అవకాశం ఇస్తాయని ఆయన అన్నారు. దేశంలో తొలిసారి ఒక బీసీని ప్రధానమంత్రిగా చూస్తున్నామని, ఇప్పుడు తెలంగాణలోనూ బీసీని సీఎం చేసుకుందామని అందుకే బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీ టికెట్ ఏవరికచ్చినా కలిసి పని చేస్తామని పలు మీటింగ్‌లలో చెప్పినమని చెప్పిన విధంగానే అందరం కలిసి బిజేపి గెలుపుకు పని చేస్తామని ఆయన తెలిపారు. హుస్నాబాద్‌కు గత 20 ఏండ్ల నుండి ఇక్కడి వస్తున్నాను అని ఒకప్పుడు మా తండ్రి బొమ్మ వెంకన్నకు సహాయకుడిగా ఇప్పుడు మీ ముందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చాను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఆనాటి నుండి ఇప్పటి వరకు హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి ఏమి లేదన్నారు. గతంలో ఉన్న ఎమ్మెల్యేకు అప్పటి ముఖ్యమంత్రి ప్రవీణ్‌రెడ్డికి జేబులో దోస్తు అని చెబుతుండే అన్నారు. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేకు పదేండ్ల నుండి వాళ్ల ఇంటికి వచ్చే ముఖ్యమంత్రి భోజనం చేసి వెళ్తారు అన్నారు. కానీ ఈ ప్రాంతం పై ఎమ్మెల్యేకు వివక్ష ఎందుకు అన్నారు. నాడు ఈ ప్రాంతంను సిద్దిపేటలో కలపొద్దు అన్న కూడా ఎమ్మెల్యే అభివృద్ధి కోసం సిద్దిపేటలో కలుపుతున్నామని అబద్ధపు మాటలు చెప్పారన్నారు. సిద్దిపేటలో కలిసాక సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల లాగా హుస్నాబాద్‌ను ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. అక్కడి నియోజకవర్గాల అభివృద్ధికి మన హుస్నాబాద్ అభివృద్ధికి నక్కకు నాగలోకంకు ఉన్న తేడా ఉందన్నారు. హుస్నాబాద్ ప్రాంతం పై ఎందుకింత వివక్ష అన్నారు. వన్‌సైడ్ ప్రేమతో అభివృద్ధి సాగుతుందని మనం మన ఎమ్మెల్యేను ప్రేమిస్తున్నాం కానీ ఆయన ఈ ప్రాంత అభివృద్ధిని, ప్రజలను మాత్రం ప్రేమించడంలేదన్నారు. ప్రధానమంత్రి మోడీ దేశాన్ని ఎలా ప్రక్షాళన చేస్తున్నాడో ఎక్కడెక్కడ ఏ రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందో అక్కడ డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందన్నారు. దేశం అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇక్కడికి కొత్తగా వచ్చాడు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థి ఒకటేపూట ముందు వచ్చి ఇప్పుడే ఇల్లు తీసుకున్నాడు..ఇప్పుడే వకాలత్ చేస్తుండు..ఇప్పుడే పూజలు చేస్తుండు...అంటే ఇది నమ్మేటట్టు ఉంటదా అన్నారు. నేను 20 ఏండ్ల నుండి, నా తండ్రి 40 ఏండ్ల నుండి అధికారం ఉన్న, లేకున్నా ఈ ప్రాంతాన్ని పట్టుకొని ఉన్నమా లేదా అనేది గుండెమీద చేయి వేసుకొని ప్రశ్నించుకొండి అన్నారు. ఏనాడు కూడా ఈ ప్రాంత ప్రజలను మోసం చేయాలి, మభ్యపెట్టాలనుకోలేదన్నారు. కేవలం ఎలక్షన్‌ల కోసం ఒక వారం ముందు వచ్చేసి ఇక్కడ టెంట్ గూడరం వేసుకొని ఉంటే ప్రజలు నమ్ముతారా అన్నారు. ఆ ఊరు కాకపోతే ఈ ఊరు అన్నట్టు ఉంది ఆయన తత్వం అన్నారు. ఆయనకు కరీంనగర్‌లో చోటు లేక మీరు ఎందుకు హుస్నాబాద్ ప్రజలని మభ్యపెట్టేందుకు వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఎందరో ఎమ్మెల్యేలుగా చేసారు కానీ ఏ ఒక్కసారి కూడా కులాల మధ్యన చిచ్చుపెట్టిన దాఖలాలు లేవన్నారు. కులాలను ముందు పెట్టి రాజకీయం ఎందుకు చేస్తున్నారంటూ ఈ ప్రాంతాన్ని గుండెకు హత్తుకున్న వ్యక్తిగా సూటిగా అడుగుతున్నానని అన్నారు. పార్టీల సిద్ధాంతం పరంగా పార్టీలకు ఇచ్చిన వాగ్ధానాలు పట్ల ముందుకు వెళ్లాలి కానీ కులాలను పట్టుకొని ముందుకు పోవద్దు అన్నారు. ఈ ప్రాంతంలో రాజకీయం ఏ విధంగా విషపూరితం అవుతుందో ప్రజలు గమనించాలన్నారు. అవన్నీ తిప్పికొట్టే బాధ్యత మనందరి మీద ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వందకు వంద శాతం అమ్ముడుపోతారు అన్నారు. అమ్ముడుపోకుండా మిగిలేది బిజేపీ పార్టీ అభ్యర్థినేనని ఆయన తెలిపారు. హుస్నాబాద్‌లో కాషాయజెండా రెపరెపలాడుతుందన్నారు. ఒక పార్టీ ఒక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుందని, మరో పార్టీ మరోక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీనే అని ఆయన స్పష్టం చేసారు. ఆ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే మా ముఖ్యమంత్రి కూడా బడుగు, బలహీన వర్గాలకు చెందినవారినే చేస్తామని చెప్పాలన్నారు. స్థానికంగా బండి సంజయ్‌కుమార్ నాయకత్వంలో హుస్నాబాద్ గడ్డ పై కాషాయ జెండాను ఎగురవెద్దామన్నారు. ఈ ప్రాంతంలో విద్య కోసం





ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలను ఎందుకు తీసుకురాలేదో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే ఈ ప్రాంతంలో మెడికల్ కాలేజ్, ఐటిఐ కళాశాలలను తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి, బీజేపీ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, ఆయా మండలాల అధ్యక్షులు విద్యాసాగర్‌రెడ్డి, గొల్లపల్లి వీరాచారి, లక్ష్మీనారాయణ, ఖమ్మం వెంకటేశం, చిరంజీవి, ఆయా మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



# కాంగ్రెస్ బీజేపీలను నమ్మి ఆగం కావద్దు


**-బిఆర్ఎస్ వస్తే సంక్షేమం.. కాంగ్రెస్ వస్తే అంధకారం**

**-మరోసారి వచ్చేది కేసీఆర్ సర్కారే**

**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**



కొమురవెల్లి, నవంబర్ 10, మనం న్యూస్: అడ్డూ అదుపు లేకుండా అమలుకు వీలుకాని హామీలనిస్తూ బిజేపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌ఎరడ్డి అన్నారు. శుక్రవారం కొమురవెల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు రాగానే రంగులు మార్చే ఊసరవెల్లిలా పలువురు ప్రజల ముందుకు వచ్చి మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, వారిని నమ్మితే ఆగమైనట్లే అని, పూర్తిగా మోసపోతారన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధిని వారు బదనాం చేస్తున్నారని, తెరాస అంటే అభివృద్ధి సంక్షేమం అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మరోసారి కేసీఆర్ సర్కార్ రావడం ఖాయమన్నారు. కొమురవెల్లి మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేస్తానన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఎల్లప్పుడూ కేసీఆర్ వెంటే ఉన్నారని, ఇప్పుడు కూడా బిఆర్ఎస్ వెంటే ఉంటారన్నారు. ఆసరా పింఛన్‌తో వృద్ధులకు ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. సమాజంలో అందరూ బాగుండాలని, ప్రజల సంక్షేమం కోసమే సీఎం కేసీఆర్ ఎల్లప్పుడూ ఆరాటపడుతారన్నారు. ఈనెల 18న సీఎం కేసీఆర్ చేర్యాల రానున్నారని, చేర్యాల రెవెన్యూ డివిజన్ విషయాన్ని సీఎం కేసీఆర్‌కు మరోసారి ఆ సమయంలో గుర్తు చేస్తామన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి బిఆర్ఎస్ అన్ని అవకాశాలు, గౌరవం వచ్చిందని, అయినా ఆయన వ్యాపారం కోసం పార్టీలు మారాడని, ఆయన మొదట వైసిపి, తర్వాత బీజేపి, ఆపై కాంగ్రెస్ అంటూ పార్టీలు మారుతూనే ఉన్నాడన్నారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మవద్దని, బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే ప్రతి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.





## దమ్ముంటే రఘునందన్‌రావు చర్చకు రావాలి

**సవాల్ విసిరిన దొమ్మాట సర్పంచ్ పూజిత వెంకట్‌రెడ్డి**



దౌల్తాబాద్, నవంబర్ 10, మనం న్యూస్: దుబ్బాక ఎన్నికల్లో భాగంగా బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు చేసిన అవాకులు చవాకుల పట్ల చర్చకు తాము సిద్ధమని, దమ్ముంటే మంగళవారం దొమ్మాటకు రావాలని దొమ్మాట సర్పంచ్ పూజిత వెంకట్‌రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రఘునందన్‌రావు ప్రజలకు మాయమాటలు చెప్తూ దొమ్మాట అభివృద్ధి తానే చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రెండున్నరేళ్లలో మాయమాటలతో గెలిచిన తాను దొమ్మాటకు ఒక్క రూపాయి పని చేశాడా అని ఎద్దేవా చేశారు. నాలుగేళ్లుగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్‌పై అవాకులు చవాకులు మాట్లాడడం సరికాదని ఆమె హెచ్చరించారు. అసెంబ్లీలో ఏ ఒక్క రోజైనా దొమ్మాట మండలం కావాలని మాట్లాడకుండా మాట్లాడానని ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు అభ్యర్థించి పబ్బం గడుపుతున్నాడని ఎద్దేవా చేశారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో అభివృద్ధి చేస్తూ గ్రామానికి తోడుగా నిలుస్తున్నాడన్నారు. అనంతరం గ్రామంలో గ్రామసభ నిర్వహించి నిరుపేదలకు గృహాలను అందజేశామని తెలిపారు. దొమ్మాటలో ఏ అభివృద్ధి చేయాలన్నా పాలకవర్గంతో సమావేశం ఏర్పాటు చేసి అందరి సమక్షంలో గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. మరోసారి రఘునందన్‌రావుకు దమ్ముంటే దొమ్మాటకు రావాలని, లేదంటే చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింహాచలం, వార్డు మెంబర్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## టేక్మాల్ మోడల్ స్కూల్‌లో మాక్ పోలింగ్

**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి**

మెదక్/టేకాల్, నవంబర్ 10, మనం న్యూస్: మండల కేంద్రమైన టేక్మాల్ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలింగ్ విషయమై ఈవియంలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రయోగాత్మకంగా ఓటింగ్ నిర్వహంచారు. ఇందులో ఆరుగురు విద్యార్థులు రామలీల, తనూజశ్రీ, ప్రియశ్రీ, కృష్ణవర్ధన్, ఎండి. హుస్సేన్, ఎండి. షఫీయొద్దీన్ పోటీలో ఉండగా 542 మంది విద్యార్థులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. వీరికి ఎన్నికల గుర్తులు సైతం కేటాయించారు. ఉపాధ్యాయులు జానకిరామ్, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌చారి, అశోక్, శ్రీధర్, జె. రమేష్, షాకీర్, రమేష్ దీపిక, అరుణ, కులకర్ణి, బిన్ని జోసెఫ్, చంద్రలేఖ, సంధ్య, సిద్ధయ్య, పిఈటి నర్సింలు తదితరులు ఎన్నికల తీరును పరిశీలించారు.



## కొడుపాకలో ధన్వంతరీ జయంతి



పాపన్నపేట, నవంబర్ 10, మనం న్యూస్: పాపన్నపేట మండల పరిధిలోని కొడుపాకలో నాయిబ్రాహ్మణ సోదరుల ఆధ్వర్యంలో ధన్వంతరీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ధన్వంతరీ భగవానుడి చిత్రపటానికి పూలమాల వేశారు. నాయకులు నాయి శ్రీను మాట్లాడుతూ ధన్వంతరీ భగవానుడు అమృత కలశంతో పాలాజీ నుండి ఉద్భవించాడని, మహావిష్ణువు అవతారమేనని, వేదాలు, పురాణాలలో దేవతల వైద్యునిగా కనిపించాడని శాస్త్రాలు బోధిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కొడుపాక నాయిబ్రాహ్మణ సోదరులు నాగరాజు, సత్యం, లింగం, బిక్షపతి, బాలయ్య, ఆగమయ్య, చెన్నయ్య, దుర్గయ్య, శ్రవణ్, రాము, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా పాపన్నపేట యువకుడు కడారి ప్రభు



మెదక్/పాపన్నపేట, నవంబర్ 10, మనం న్యూస్: మెదక్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పాపన్నపేటకు చెందిన యువకుడు, రజక సంఘం నాయకుడు కడారి ప్రభు శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్‌కు సమర్పించారు. నామినేషన్ సమర్పించిన అనంతరం ప్రభు మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపించకపోవడం, దత్తత తీసుకున్న పాపన్నపేటను అభివృద్ధి చేయకపోవడంవల్లనే తాను నామినేషన్ వేసినట్లు తెలిపారు. ఆయన వెంట పిడిచన్‌పల్లి మాజీ సర్పంచ్ సంజీవరావు, సుంకరి చరణ్, రజక సంఘం నాయకులు మల్లయ్య, ఈశ్వర్, విఠల్, ప్రసాద్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



తొగుట, నవంబర్ 10, మనం న్యూస్: తొగుట మండలంలో ఐకేపి ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం నాడు అధికారులు ప్రారంభించారు. మండలంలోని తుక్కాపూర్, గోవర్ధనగిరి, వరదరాజ్‌పల్లి, ఘనపూర్, ఎల్. బంజేరుపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులు వారి పంటలకు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ధాన్యాన్ని కల్లాల వద్ద ఆరబెట్టి శుద్ధి చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, కామన్ గేడ్ ధాన్యానికి రూ. 2183లు మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియం మగ్దుంఅలీ, సిసిలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, సిఏలు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో

# ధన్వంతరి జయంతి వేడుకలు



మిరుదొడ్డి, నవంబర్ 10, మనం న్యూస్‌: మిరుదొడ్డి మండల నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వారి కులదైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను మిరుదొడ్డి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు పయ్యావుల యాదగిరి మాట్లాడుతూ తమ నాయిబ్రాహ్మణ కులదైవమనైన ధన్వంతరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు పయ్యావుల నర్సింలు, తిరుపతి, వెంకట్, ఆంజనేయులు, శ్రీనివాస్, నరేందర్, శ్రీకాంత్, శంకర్, రితిక్, శివ, వెంకటేష్, రాములుతోపాటు మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి

# మైనంపల్లి రోహిత్ గెలుపు ఖాయం

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మారుతి



నిజాంపేట, నవంబర్ 10, మనం న్యూస్‌: మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారుతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటా మన్నారు. తెలంగాణ ప్రజలు తెరాస పార్టీని నమ్మే స్థితిలో లేరని, కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతుందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈసారి మెదక్ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నేటి మాదిగల విశ్వరూప మహాసభను

# విజయవంతం చేయండి



గజ్వేల్, నవంబర్ 10, మనం న్యూస్‌: ఎస్సీ వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నవంబర్ 11న నేడు హైదరాబాద్‌లో జరిగే పరేడ్ గ్రౌండ్‌లో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరిగే మాదిగల ఉప కులాల విశ్వరూప మహాసభకు సిద్దిపేట జిల్లా నుండి మాదిగలు, ముఖ్యంగా విద్యార్థులు, యువకులు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మైస రాములు, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల ప్రభుత్వం

### -20 రోజుల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### -బిఆర్ఎస్ పాలనలో పదేళ్లు మోసపోయాం

### -కాంగ్రెస్ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్



మెదక్/పాపన్నపేట, నవంబర్ 10, మనం న్యూస్‌: కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని, ప్రతి ఇంటికి పథకాలు రావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సానిపల్లి, ఎనికేపల్లి, సీతానగరం, డాక్యతండా, రాజ్యతండా, ఆర్కెల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోహిత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చేయి గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపిస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలో పేదల ఆకలి కేకలు ఉండవని, మీరందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే 20 రోజుల్లోనే ఇందిరమ్మ రాజ్యం రాబోతుందన్నారు. ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మిస్తామని, తెరాస పదేళ్ల పాలనలో డబుల్ బెడ్‌రూమ్ పథకం, గృహలక్ష్మి పథకం విఫలమయ్యాయని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, 20 రోజుల తర్వాత మీ కష్టాలు తీరనున్నాయని భరోసానిచ్చారు. ఎన్నికలు రాగానే సెంటిమెంట్ పేరుతో ఓట్లు దండుకునే బిఆర్ఎస్‌ను ఓడించి తరిమికొట్టాలన్నారు. ఆయన వెంట కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమంలో పని చేసిన వారికి గుర్తింపు లేదు

జగదేవ్‌పూర్, నవంబర్ 10, మనం న్యూస్‌: ఉద్యమంలో పని చేసిన వారికి గుర్తింపు లేదని ఇటిక్యాల మాజీ ఎంపిటిసి భాస్కర్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 నుండి పార్టీ కోసం కష్టపడిన వారిని వదిలేసి 2018లో కేసీఆర్‌కు ఓటు వేయని వారిని దగ్గర పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారన్నారు. నాడు పనిచేసిన నాయకులకు నేడు వత్తాసు సరైంది కాదన్నారు. పార్టీ కోసం కష్టపడి లాఠీ దెబ్బలు తిన్న వారికి గుర్తున్న సంగతి బిఆర్ఎస్ నాయకులకు తెలియదా అని గుర్తు చేశారు. గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాలకు తమకు సమాచారం ఇవ్వడం లేదని, ఇవి పునరావృతమైతే బిఆర్ఎస్‌కు రాజీనామా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాములు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు ఉమర్, లింగం, పర్వతాలు, ఐలయ్య, కనకయ్య, కిష్టయ్య, మల్లేష్, రమణ తదితరులు ఉన్నారు.

## మెదక్ గడ్డపై మరోసారి ఎగిరేది బిఆర్ఎస్ జెండా

### మాజీ ఎంపిపి బిజ్జు సంపత్



నిజాంపేట, నవంబర్ 10, మనం న్యూస్‌: అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపొంది మెదక్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని మాజీ ఎంపిపి బిజ్జు సంపత్ ధీమా వ్యక్తం చేశారు. అక్షరాలు చదివే విద్యార్థుల నుండి వృద్ధాప్యంలోని ముసలివాళ్ల వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి మెదక్ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఎంతో మందికి రైతు బీమా పథకం, రైతుబంధు వంటి పథకాలు అందించారన్నారు. ఈసారి ఎన్నికల్లో మూడవసారి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని, మెదక్ మహిళల నోట నుండి మన ఆడబిడ్డ గెలుపు ఖాయమని వస్తుందని, ఆమెను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాన్నారు. కావున ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

### సిద్దిపేట త్రీ టౌన్ సిఐ భానుప్రకాష్

### కేంద్ర బలగాలతో ఆయా గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 10, మనం న్యూస్‌: ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేందుకు అందరూ సహకరించాలని సిద్దిపేట త్రీ టౌన్ సిఐ భానుప్రకాష్ అన్నారు. శుక్రవారం పొన్నాల, కిష్టాపూర్, తడ్కపల్లి, ఎన్సాన్‌పల్లి గ్రామాల్లో సిఐ భానుప్రకాష్, ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు ప్రాధాన్యత చాలా గొప్పదన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసేందుకు ప్రశాంతమైన వాతావరణం కలిగిస్తామన్నారు. ఎవరైనా మద్యానికి, డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిస కావద్దని, తమకు నచ్చిన వ్యక్తికి నిర్భయంగా ఓటు వేసుకొని గెలిపించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాలకు గురి చేయాలని చూస్తే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, వెంటనే సంబంధిత అధికారులు స్పందిస్తారని తెలిపారు.

# నీ బండారం త్వరలోనే బయటపడుతుంది



-జైలుకు పంపే వరకు నిద్రపోను

-హరీష్‌రావుపై విరుచుకుపడ్డ మైనంపల్లి హన్మంతరావు

-గజ్వేల్‌లో నర్సారెడ్డికి మద్దతుగా ప్రచారం





గజ్వేల్, నవంబర్ 10, మనం న్యూస్ః తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి సోనియాగాంధీ తెలంగాణను ఇస్తే నేడు బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందని, మరోవైపు హరీష్‌రావు గజ్వేల్, మెదక్, దుబ్బాక నియోజకవర్గాలను భ్రష్టు పట్టించాడని మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు మండిపడ్డారు. శుక్రవారం రోజున గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి నామినేషన్‌లో పాల్గొని ఆయనకు మద్ధతుగా ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రానుందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హరీష్‌రావు బండారం బయట పెడుతానని, హరీష్‌రావును జైలుకు పంపే వరకు నిద్రపోనని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. గజ్వేల్లో గ్రామాలను దత్తత తీసుకొని ఏమీ చేయలేదని, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డికి గులాబీ రంగుపూసి నియోజకవర్గంలో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. గజ్వేల్ ప్రజలకు బిఆర్ఎస్ నాయకులు ఏమిచ్చినా తీసుకోండి కానీ తమ ఓటు మాత్రం హస్తం గుర్తుకు వేసి తూముకుంట నర్సారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ పతనానికి నాంది పలకాలన్నారు. సంగారెడ్డిలో వందల ఎకరాల్లో ప్రభుత్వ భూములు హరీష్‌రావు ఖబ్జా చేశాడని, హరీష్‌రావుగానీ, బిఆర్ఎస్ నాయకులు గానీ కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే బాగుండదని, బిఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి నామినేషన్‌ను బలపరచడానికి అధిక సంఖ్యలో ప్రజలు పోటెత్తారు. నర్సారెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అని ధీమా వ్యక్తం చేశారు. దొర పాలన పోవాలంటే రాచరిక పాలన తొలగి పోవాలని, ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటేయాలని వారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదగిరి, బంగారురెడ్డి, నరేందర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, సర్ధార్‌ఖాన్, ఇక్బాల్, నక్క రాములు తదితరులు ఉన్నారు.

**-భారీగా తరలిన నాయకులు**

గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డికి మద్ధతుగా నాయకులు రాచమల్ల బంగారి, చిలుకూరి మహేందర్‌రెడ్డి, ఇటిక్యాల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు భారీగా తరలివెళ్లారు. వారు మండల పార్టీ అధ్యక్షులుకేశిరెడ్డి రవిందర్‌రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి తరలివెళ్లి మద్ధతు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో నర్సారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. గజ్వేల్ ప్రజలంతా బిఆర్ఎస్ పాలనతో విసుగుచెంది ఉన్నారని, నేడు ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారన్నారు.

## ఎన్నికల అబ్జర్వర్లను నేరుగా సంప్రదించవచ్చు



సిద్దిపేట, నవంబర్ 10, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్లుగా నియమించబడ్డ అధికారులను నేరుగా గానీ, ఫోన్‌లోగానీ సంప్రదించవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు సిద్దిపేటలోని హరిత మినర్వా హోటల్లో అందుబాటులో ఉంటారన్నారు.

## పారదర్శకంగా ఎన్నికలు జరగాలి

**-ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనామ్ టెన్సింగ్ బుటియా**



సిద్దిపేట, నవంబర్ 10, మనం న్యూస్ ప్రతినిధిః ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సిపి శ్వేత తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనామ్ టెన్సింగ్ బుటియా పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జిల్లాలోని నియోజకవర్గాల అధికారులతో సమీక్ష సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోనమ్ టెన్సింగ్ బుటియాకు సిపి ఎన్నికల ఏర్పాట్లను, చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం సోనమ్ టెన్సింగ్ బుటియా మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులను బైండోవర్ చేయాలని, డబ్బు, మద్యం రవాణా జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు అందె శ్రీనివాస్‌రావు, ఎస్. మల్లారెడ్డి, ఏసిపిలు రమేష్, సతీష్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు




గజ్వేల్, నవంబర్ 10, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా రాగుల నాగరాజు నామినేషన్ దాఖలు చేశారు. రైతుసంక్షేమం, విద్యా ఉద్యోగాల్లో పెద్దపీటగా బిసివై పోరాటం చేసే విధంగా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా కృషి చేస్తానన్నారు. తనను గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా బి ఫామ్ ఇచ్చినందుకు భారతీయ చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర యాదవ్‌కు, గజ్వే నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటితో ముగిసిన నామినేషన్‌ల పర్వం

**-అత్యధికంగా గజ్వేల్‌లో 84 నామినేషన్‌లు**

సిద్దిపేట, నవంబర్ 10, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా నామినేషన్‌ల ప్రక్రియ నేటితో ముగిసింది. సిద్దిపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో భాగంగా గజ్వేల్‌లో 84, సిద్దిపేటలో 41, దుబ్బాకలో 22, హుస్నాబాద్‌లో 16 మొత్తంగా 163 నామినేషన్‌లు వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ తెలిపారు.



## సమస్యాత్మక కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

**జిల్లా పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బుటియా**

గజ్వేల్, నవంబర్ 10, మనం న్యూస్ః జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బుటియా అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లోని ఐఓసిలోని స్ట్రాంగ్‌రూమ్ భద్రత, మహతి విద్యాలయంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రం వద్ద బందోబసుత ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, తనిఖీ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికలకు సంబంధించి ఏదైనా సమాచారముంటే 8712667306 నెంబర్‌కు తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



# ప్రజా సమస్యలు పట్టని బీఆర్ఎస్ ప్రభుత్వం



దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 10, మనం న్యూస్: పోరాడి సాధించుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకొని కుటుంబాన్ని పోషించుకుంది తప్ప ప్రజా సమస్యల పట్ల బిఆర్ఎస్ ఏనాడూ స్పందించలేదని దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని గొప్పలు చెప్పే బిఆర్ఎస్ పోతారెడ్డిపేటలోని దళితుల భూములకు సంబంధించి 150 ఎకరాల భూమిని ధరణిలో చేర్చకపోవడంతో రైతులు ఆందోళనకు దిగితే పేద ప్రజల గొంతుకగా ఆనాడు రైతాంగ సమస్యల కోసం అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే తానే అని అన్నారు. శుక్రవారం రోజున భూంపల్లి, అక్బర్‌పేట మండలంలోని పోతారెడ్డిపేట, రామేశ్వరంపల్లి, చిన్ననిజాంపేట, కూడవెల్లి గ్రామాల్లో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష ఎకరాలకు పంట పొలాలకు నీరిచ్చామని ఈ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే తప్ప పోతారెడ్డిపేట గ్రామంలోని పెద్ద చెరువు మరమ్మత్తు కోసం రూ. 10 కోట్ల నిధులు విడుదల చేయాలని ఎన్నిసార్లు ప్రశ్నించినా ఈ ప్రభుత్వం వినలేదన్నారు. మంత్రి హరీష్‌రావు కోమటిచెరువు సుందరీకరణల కోసం రూ.150 కోట్లు ఖర్చు చేశాడని, అదే ఈ గ్రామ పెద్ద చెరువు ఫీడర్ ఛానల్ మరమ్మత్తుల కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయిస్తే చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామాల రైతన్నలకు మేలు జరిగేదన్నారు. పదేళ్లు ఎంపిగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డి ఏనాడు కూడా ఈ సమస్యపై మంత్రి హరీష్‌రావును అడగలేదన్నారు. కూడవెల్లి రామలింగేశ్వరస్వామి ఆలయానికి కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రసాద్ స్కీమ్ కింద రూ. 10 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. నాడు ఉప ఎన్నికల్లో భూంపల్లి అక్బర్‌పేట మండలం ఏర్పాటు చేయకపోతే మరోమారు ఓట్ల కోసం మీ వద్దకు రానని చెప్పడం జరిగిందని, ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సరంనర లోపే అక్బర్‌పేట భూంపల్లి మండలాన్ని ఏర్పాటు చేశానన్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు తామే మండలం చేశామని గొప్పలు చెప్తున్నారని, వారే చేస్తే నిజాంపేట మండలం అయినపుడు ఆరోజే ఈ మండలం ఎందుకు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎప్పుడు అవకాశం వచ్చినా ఇక్కడి పేద ప్రజల కోసం సమస్యల పరిష్కారానికై మీ గొంతుకగా అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. దళితులకు దళితబంధు ద్వారా రూ.10 లక్షలు ఇస్తామన్న ప్రభుత్వం ఇక్కడి దళితులకు దళితబంధు ఎందుకు ఇవ్వలేదో బిఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. రెండున్నరేండ్లలోనే ఇక్కడి ప్రాంత అభివృద్ధికి కృషి చేశానని మరోమారు ఐదేండ్లకు అవకాశమిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతానని, ఈఎన్నికల్లో కమం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



### -పార్టీలోకి చేరికలు...

దుబ్బాక మండలం బల్వంతాపూర్ గ్రామ సర్పంచ్ బాల్‌లక్ష్మి కిష్టయ్య, ఉప సర్పంచ్ జంగిటి వెంకటస్వామితోపాటు ఎనిమిది మంది వార్డు మెంబర్లు దండుగుల యాదగిరి, దున్నపోతుల కనకయ్య, సొడు విద్యాసాగర్ మహమ్మద్ మౌలానా, సొడు శంకర్, రెడ్డబోయిన రాజయ్యతోపాటు బూత్ అధ్యక్షులు కమలాకర్, బీసి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి గణేష్, బిసి మోర్చ కార్యవర్గ సభ్యులు కొంగరి శంకర్, నరసింహరాజ్, రాజేందర్, యాదగిరి, సంపంగి, మల్లయ్య, యాదగిరి, రాజేష్, శివ, ఎల్లం, అరుణ్, ఎస్. నవీన్, కార్తీక్, పెద్ద కనకయ్య, సొడు కరుణాకర్, కాంత్‌తోపాటు సుమారు 45 మంది బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు. అక్బర్‌పేట భూంపల్లి మండలం కూడవెల్లి ఉప సర్పంచ్ చెరుకు స్వరూప యాదగిరి, నాయకులు ఎమ్మ కిష్టయ్య, పద్మశాలిగడ్డకు చెందిన సుమారు 30 మంది బిఆర్ఎస్ నాయకులు, రఘోత్తంపల్లి ఉప సర్పంచ్ బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపిలో చేరారు.

### -మిరుదొడ్డిలో...

బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంలో కూరుకుపోయిందని బీజేపి కిసాన్‌మోర్చ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు దేవరాజు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో బీజేపి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేస్తూ పరంపోగు భూములను అమ్ముకుంటూ ప్రజలను మభ్యపెట్టడం జరుగుతుందన్నారు. మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే పరంపోగు భూములన్నీ అమ్మడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇప్పటికీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఓట్లు దండుకోవడం కోసం మళ్లీ గ్రామాల్లో తిరుగుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో పువ్వు గుర్తుపై ఓటేసి బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు సాయిగౌడ్, పర్శరాములు, బూత్ కమిటీ సభ్యులు, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీజేవైయం మండల ప్రధాన కార్యదర్శి లింగాల సదానందరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు గడిచినప్పటికి దుబ్బాక నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రఘునందన్‌రావు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాతే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. కావున ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల



మాటలు నమ్మకుండా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ



సమావేశంలో బీజేపి నాయకులు బయ్యారం రమేష్, చంద్రకుమార్, నవీన్‌తోపాటు తదితరులు ఉన్నారు.

### -చేగుంటలో...

చేగుంట మండలం చిన్నశివునూరు, పెద్ద శివునూరు, మక్కరాజ్‌పేట గ్రామాల్లో శుక్రవారం రోజున రఘునందన్‌రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని, కరోనా కష్టకాలంలో పేదలకు నేటి వరకు ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసిందని, మరో ఐదేండ్ల వరకు కూడా ఉచితంగా రేషన్ షాపు ద్వారా బియ్యాన్ని పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు. మూడేళ్లలోనే చేగుంట మండలంలో తహసీల్దార్, ఎంపిపి కార్యాలయాలను ఏర్పాటు చేశానన్నారు. చేగుంట నుండి మక్కరాజ్‌పేట మీదుగా గజ్వేల్‌వరకు డబుల్ రోడ్డును కేంద్ర నిధులతో చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన బిల్లులు రాక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న ఘనత ఈ రాష్ట్రానికే దక్కుతుందని, దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీజేపితోనే సాధ్యమవుతుందన్నారు.



# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

### -67వ ఎస్‌జిఎఫ్ పోటీలు

### -పోటీలు ప్రారంభించిన నవీన్ మిట్టల్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 10, మనం న్యూస్: ఆటల పోటీలలో గెలవడం, ఓడడం సహజమని తెలంగాణ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ శాఖ కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం 67వ స్కూల్ గేమ్స్ జూనియర్ కాలేజెస్ ఫెడరేషన్ అండర్ - 19 బాలుర, బాలికల రాష్ట్ర స్థాయి బాలికల టోర్నమెంట్‌ను సిద్దిపేట జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాలలో కలెక్టర్‌తో కలిసి పారరంభించారు. ఈ పోటీలలో 40 మది కోచ్‌లు, 240 మంది క్రీడాకారులు, 10 టీమ్‌లు పాల్గొంటాయన్నారు. ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ గెలిచే వారిని మోటివేషనల్ ఇన్‌స్పిరేషన్‌గా తీసుకొని ముందుకు సాగాలన్నారు. పోటీతత్వంతోపాటు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. అనంతరం సిద్దిపేట, నిజామాబాద్ జట్ల మధ్య వాలీబాల్ ఆటను ప్రారంభించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ సూర్యప్రకాష్, జిల్లా యువజన క్రీడాశాఖాధికారి నాగేందర్, జిల్లా కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి , శారద తదితరులు పాల్గొన్నారు.







## కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందిద్దాం

### ప్రచారంలో పాల్గొన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి



జగదేవ్‌పూర్, నవంబర్ 10, మనం న్యూస్ః త్వరలో జరగబోయే ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గం నుండి సీఎం కేసీఆర్‌కు హ్యాట్రిక్



విజయం అందిద్దామని ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని ధర్మారం, కొత్తపేట, పీర్లపల్లి, ఇటిక్యాల, లింగారెడ్డిపల్లి, బిజి వెంకటాపూర్, తీగుల్, రాంనగర్ గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గజ్వేల్‌లో చేసిన అభివృద్ధితోపాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుంచేందుకు అమలు చేసిన సంక్షేమ పథకాలే ప్రజల చేత కేసీఆర్‌ను గెలిపిస్తాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. గత పాలకుల హయాంలో ప్రజలను, అభివృద్ధిని విస్మరించారని, కానీ స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ప్రభుత్వాని నిర్వీర్యం చేసే కుట్రకు తెరతీస్తుందని మండిపడ్డారు. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా సీఎం కేసీఆర్ రైతులకు, ప్రజలకు తగిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించి తెలంగాణను అగ్రగామిగా నిలిపారన్నారు.

–ధర్మారెడ్డిపల్లిలో.. ధర్మారెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ గెలుపుకై ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలి




సిద్ధిపేట రూరల్, నవంబర్ 10, మనం న్యూస్ః ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ జరగాలని హుస్నాబాద్, సిద్ధిపేట నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ జయశ్రీ ఎస్‌బోజ్ అన్నారు. శుక్రవారం ఎన్నికల అధికారి ప్రశాంత్ జె పాటిల్‌తో కలిసి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు ఎన్నికలు జరిగేంత వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌ఓ కన్వీనర్ రవికుమార్, ఎలక్షన్ ఐటి న్యూ నోడల్ ఆఫీసర్ ఈడియం ఆనంద్ తదితరులు ఉన్నారు.

# పదేండ్లు అవుతన్నా..ఓటును మార్చుకోలేదు

- ఎమ్మెల్యే సతీశ్ పై కాంగ్రెస్ చార్జీషీట్
- బిజేపి, బీఆర్ఎస్ ఒక్కటే
- మాజీ ఎంపీతో నేను చర్చకు సిద్ధం
- భూనిర్వాసితుల పై లాఠీచార్జీ చేపించిన ఎమ్మెల్యే మనకొద్దు
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్

హుస్నాబాద్,నవంబర్ 10,(మనం న్యూస్)ః స్థానిక ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పదేండ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న తన ఓటు హక్కును హుస్నాబాద్‌కు ఎందుకు మార్చుకోలేదని ఆయన ప్రశ్నించారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పై కాంగ్రెస్ పార్టీ చార్జీషీట్ విడుదల చేసింది. ఆనంతరం పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ చార్జీషీటు ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని ఆయన తెలిపారు. సతీశ్‌కుమార్ పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో పేదవాళ్లకు ఒక డబుల్ బెడ్‌రూమ్ కట్టివ్వలేదన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులు పూర్తి చేయకపోగా, భూనిర్వాసితులను ఆడ, మగ అని తేడా లేకుండా దురుసుగా ప్రవర్తించి, అర్ధరాత్రి లాఠీచార్జీ చేసిన ఘనత ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ది అన్నారు. వ్యవసాయాధారితమైన ఈ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. వ్యవసాయ గిడ్డంగుల సామర్థ్యం పెంచే ప్రయత్నం చేయలేదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలనుకుంటున్నారని, ఏ గ్రామానికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే వైఫల్యాల పై మాట్లాడితే వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారంటూ ప్రెస్‌మీట్‌లు పెట్టి నా పై ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యే సమర్థుడు అయితే హుస్నాబాద్‌ను ఎందుకు అభివృద్ధి చేయలేకపోతున్నారో బదులివ్వాలన్నారు. బిజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని, వేములవాడ, సిరిసిల్లలో ఏం జరుగుతుందో




చూస్తే అర్థమవుతుందన్నారు. బిజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని పక్కా ఆధారాలతో త్వరలోనే మీడియా ముందు చూపెడతానని ఆయన పేర్కొన్నారు. సతీశ్ బాబు ఓటు సింగాపురంలో వేసి హుస్నాబాద్ గడ్డ పై ఎమ్మెల్యేగా పోటీ చేయడం సబబు కాదన్నారు. పదేండ్లు అవుతున్న తన ఓటు హక్కును ఎందుకు మార్చుకోలేదో ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. ఎమ్మెల్యేను కలవాలంటే వరంగల్ పోవాలి నేను ఎమ్మెల్యేగా గెలిస్తే హుస్నాబాద్‌లోనే ప్రజలందరూ కలవవచ్చునని ఆయన తెలిపారు. హుస్నాబాద్ సెంటిమెంట్ అంటూ ప్రజలకు కన్నీళ్లు...డేవలప్‌మెంట్, నీళ్లు మాత్రం సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు అన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కరీంనగర్ డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్‌నేత, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మంద ధర్మయ్య, కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, పున్న లావణ్య, కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్, నాయకులు కుమారస్వామి, వెన్న రాజు, భీక్య, బూరుగు కిష్టస్వామి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# నాకు రాజకీయ భిక్షపెట్టింది మీరే

హుస్నాబాద్,నవంబర్ 10,(మనం న్యూస్)ః నాకు రాజకీయ భిక్షనిచ్చిందే హుస్నాబాద్. మీ ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేనయ్యా. ప్రతి ఒక్కరూ గర్వంగా తలెత్తుకునేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసా. ఇంకా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నా. ఇప్పటికి రెండు సార్లు గెలిపించారు.మూడోసారి జరుగుతున్న ఈ ఎన్నికల్లోనూ మీ బిడ్డగా భారీ మెజార్టీతో దీవించండి అని నియోజకవర్గ ప్రజలకు హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ విజ్ఞప్తి చేసారు. పట్టణ కేంద్రంలోని 8, 9, 18, 19 వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీకి అత్యధికంగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసామన్నారు. అంతర్గత రోడ్లు, మురికి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, ఎల్లమ్మ చెరువు మరమ్మతులు, ఇండోర్ స్టేడియం, డిగ్రీ కళాశాల, ఉమెన్స్ హాస్టల్ భవనం, టిటిసి భవనం, డయాలసిస్ సెంటర్, దవాఖాన భవన నిర్మాణం, మాతా శిశు సంరక్షణ కేంద్రం, వ్యవసాయ మార్కెట్, ఐఓసి కార్యాలయం, ఎన్నో భవనాలను మున్సిపాలిటీలో నిర్మించామన్నారు. నాకున్న ధైర్యం, బలం, బలగం...నాయకులు, కార్యకర్తలేనని స్పష్టం చేసారు. తామే అభ్యర్థి అన్న విధంగా రేయింబవళ్లు శ్రమిస్తూ మరోసారి మనస్ఫూర్తిగా దీవించాలని ఆయన కోరారు. నాడు హుస్నాబాద్ ఎట్లుండేదో..నేడు ఎట్లయ్యిందో ప్రజలు ఆలోచించాలని ఆయన సూచించారు. మీ ఆశీర్వాదంతో మీ అండదండలతోనే ఈ స్థాయికి ఎదిగానని ఆయన చెప్పారు. కాంగ్రెస్, బిజేపీ హుస్నాబాద్‌కు ఏం చేశాయో ఆ పార్టీ నాయకులను నిలదీయాలని ప్రజలకు ఆయనపిలుపునిచ్చారు. తాత్కాలిక ప్రయోజనాలకు లొంగిపోతే మళ్ళీ యాభై ఏండ్లు బాధపడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. హుస్నాబాద్ ప్రజల పైన మా నాయకత్వం పైన పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఎవరూ ఎన్ని ప్రలోభాలు పెట్టినా..కుట్రలు చేసినా కుతంత్రాలు పన్నినా హుస్నాబాద్ ప్రజలు అభివృద్ధి కాముకులు, చైతన్యవంతులన్నారు. ఎన్ని మాటలు చెప్పినా...ఎన్ని పిట్ట కథలు చెప్పినా లొంగిపోరన్నారు. కండ్ల ముందు కనిపిస్తున్నా అభివృద్ధి, ఇంటింటికీ చేరుతున్న సంక్షేమం ఈ రెండు తప్పకుండా గెలిపిస్తాయన్న నమ్మకం నాలో ఉందన్నారు.





నాకున్న ధైర్యం నాబలం నా గులాబీ దండు..నా అన్నలు, తమ్ముళ్లు, నాయకులు, కార్యకర్తలేనని స్పష్టం చేశారు. తామే అభ్యర్థి అన్న విధంగా రేయింబవళ్లు శ్రమిస్తూ తనను రెండు ఎలక్షన్‌లలో గెలిపించారని చెప్పారు. మూడో ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి గెలిపిస్తారన్న నమ్మకం ఉందన్నారు. కరెంట్, నీళ్లు, ఇవ్వని కాంగ్రెస్, సంక్షేమం ఇవ్వని బీజేపీకి ఓటెద్దామా..? తొమ్మిదిన్నరేండ్లు మీలో ఒకడిగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడ్డ బీఆర్ఎస్ అభ్యర్థిగా నాకు ఓటేస్తారా అని ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

### అక్కడ చెల్లని రూపాయి...ఇక్కడ చెల్లుతుదా

ప్రతిపక్ష నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి గురించి కొంతమంది ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. వారి కల్లబొల్లి మాటలు ప్రజలు పట్టించుకోరని ప్రజలకు వాస్తవాలు తెలుసు అన్నారు. గతంలో ఆయన ఎంపీగా ఉన్నపుడు ఈ నియోజకవర్గానికి ఏం చేశారు, కరీంనగర్ లో మూడుసార్లు ప్రజలు తిరస్కరిస్తే ఇక్కడికి వచ్చి హుస్నాబాద్ అభివృద్ధి చెందలేదు నేను అభివృద్ధి చేస్తాను అంటూ మాయమాటలు చెబుతున్నాడంటూ ఆయన ఆగ్రహాం వ్యక్తం చేసారు.













# దేడ్‌లాఖ్ పక్కా



సిద్దిపేట, నవంబర్ 10, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట గౌరవాన్ని ఎల్లలు దాటించిన ప్రజా నాయకుడు హరీష్‌రావుకు దేడ్‌లాఖ్ మెజార్టీ పక్కా అంటూ సిద్దిపేటలో బిఆర్‌ఎస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించింది. రోజూ 18 గంటలు ప్రజల కోసం పని చేసే ప్రజా నాయకుని వెంటే మేమంతా అంటూ ముక్తకంఠంతో నినదిస్తూ ముందుకు సాగింది గులాబీ దండు. నియోజకవర్గంలోని గ్రామం, వార్డు అనే తేడా లేకుండా బిఆర్‌ఎస్ శ్రేణులన్నీ ప్రచార హోరును ప్రారంభించాయి. ఇప్పటికే పలు సంఘాలు, పలు గ్రామాలు ఏకగ్రీవ తీర్మానాన్ని అందిస్తున్న దరిమిల నామినేషన్‌ల ప్రక్రియ పూర్తి కావడంతో బిఆర్‌ఎస్ పార్టీ సాగిస్తున్న ప్రచారం స్థానిక గులాబీ నేతల్లో జోష్‌ను పెంచుతోంది. ఆరుసార్లు అంతకంతకూ వె ం జార్టీ ని







అందించిన

సిద్దిపేటలో ఈ సారి దేడ్‌లాఖ్ పక్కా మెజార్టీలో హరీష్‌రావు గెలుపులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలంటూ నిర్వహిస్తున్న ర్యాలీ ఆకట్టుకుంది. సిద్దిపేట పట్టణంలో శుక్రవారంనాడు 35, 36వ వార్డుల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, అర్బన్ మండలంలోని మందపల్లి, ఎల్లుపల్లి గ్రామాల్లో సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామంలో ఎంపిపి ఒగ్గు బాల్జకృష్ణలు విస్తృత ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో మండల పార్టీ యూత్ విభాగం అధ్యక్షులు సందబోయిన శ్రీకాంత్ హరీష్‌రావుకు మద్ధతుగా ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట సర్పంచ్ తిప్పని రమేష్, ఉప సర్పంచ్ అన్మాస్, ప్రకాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

-చిన్నకోడూరులో... గుండెగుండె ఒకటి చేసి లక్ష 50 ఎ ే ల వె ం జార్టీ హ రీ ష్‌రా వు కు పక్కా అందిస్తామని జెడ్పి చైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు అన్నారు. ప్రచారంలో భాగంగా అనంతసాగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభిం చారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే ఏకైక నాయకుడు మంత్రి హరీష్‌రావు అని, అలాంటి నాయకుడు దొరకడం మన అదృష్టమన్నారు. సిద్దిపేట కీర్తిని దేశవ్యాప్తంగా నిలబెట్టి సిద్దిపేటను అన్ని రంగాల్లో నిలబెట్టిన అభివృద్ధి మాంత్రికుడు హరీష్‌రావుకు జనం మరోసారి ఓట్ల రూపంలో ప్రేమను చాటుకుంటా రన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ వనిత రవిందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్‌లు సదానందం, కనకరాజు, మహిళా నాయకురాలు అలసాని రాజశ్రీ, వజ్రవ్వ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.















# అక్రమాలు భూ దందాలకు చెక్

**-దొర అహంకారాన్ని అణిచివేస్తాం**

**-జీవితం ఉన్నన్ని రోజులు సేవ కోసమే**

**-బిఎస్పీ అభ్యర్థి గాదగోని చక్రధర్‌గౌడ్**

సిద్దిపేట, నవంబర్ 10, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేటలో పెచ్చుమీరిన అక్రమాలు, భూ దందాలకు ఇక చరమగీతం పాడే సమయం ఎంతో దూరం లో లేదని బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అభ్యర్థి గాదగోని చక్రధర్ గౌడ్ అన్నారు. బలమైన నాయకుడిగా చెలామణి అవుతున్న వ్యక్తికి చెక్ పెట్టడమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. శుక్రవారంనాడు స్థానిక ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమా వేశంలో మాట్లాడుతూ బహుజనుల సంక్షేమమంటూ మాట్లాడే పార్టీలు ఆచరణలో వికటహాసం చూపుతున్నాయని, బహుజనుల కోసం నిలబడేది ఒక్క బిఎస్పీ మాత్రమే అన్నారు. నిరుద్యోగులకు అండగా ఉండేందుకే పోరాటంలో నిలబడ్డానని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులంతా గల్లీగల్లీ ఇంటింటికి తిరిగి బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను వంచించిన తీరును వివరించాలన్నారు. 1200 మంది అమరుల చావుకు కారణమైన హరీష్‌రావును ఓడగొట్టేందుకు అంబేద్కర్ ఆశయ సాధన కోసం కలిసి ముందుకు సాగనున్నట్లు తెలిపారు. సిద్దిపేటలో ఉన్న దొంగ ఓట్ల తీరుపై ఇప్పటికే ఫిర్యాదు చేశామని, దొరల కోటను బద్ధలు కొట్టడమే లక్ష్యంగా పయనముంటుందన్నారు. జర్నలిస్టులను కాపాడుకుంటామని, వారికి అండగా నిలుస్తామని, బిఎస్పీ సిద్దిపేటలో గెలిస్తే ప్రతి జర్నలిస్టుకు వంద గజాల స్థలం ఇస్తానన్నారు. ఎన్నికలెప్పుడొచ్చినా రిగ్గింగ్ చేస్తూ హరీష్‌రావు మెజార్టీ కోసం పాకులాడుతున్న ఏసిపి సురేందర్‌రెడ్డిని తక్షణమే మార్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అక్రమ కేసులు బనాయిస్తే, బెదిరిస్తే భయపడేది లేదని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. భారతీయ జనతా పార్టీపై ఎంతో నమ్మకం ఉండేదని, సేవ చేసే వ్యక్తికి , హరీష్‌రావుకు ధీటైన వ్యక్తి తానే అని సర్వేలో తేలినప్పటికీ అసమర్థుడికి టికెట్ ఇచ్చిందన్నారు. పటాన్‌చెరులోనూ బడుగు బలహీన వర్గాల కోసం అండగా నిలబడ్డ నీలం




మధుకు చివరకు అండగా నిలబడ్డది బిఎస్పీ మాత్రమే అన్నారు. అభివృద్ధి పేరుతో తిన్న అవినీతి సొమ్మంతా కక్కిస్తానని, ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జక్కుల వెంకట్, జిల్లా అధ్యక్షులు మోహన్, నాయకులు అశోక్, పుల్లూరు ఉమేష్, పంగ బాబు, మల్లేశం, గజ్వేల్ తిరుపతి, వేణు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే నా నాయకులు

**-ఓటువేసి ఆశీర్వదించండి**

**-పల్లె పల్లెన సమస్యలు పరిష్కరిస్తా**

**-కాంగ్రెస్ దుబ్బాక అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి**



దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 10, మనం న్యూస్: దుబ్బాక కాంగ్రెస్ పార్టీ సింహం సింగిల్‌గా వచ్చింది..ఎలాంటి ఇతర నాయకుల మద్దతు పొందకుండా నేరుగా స్వయంగా బరిలోకి దిగిందని, దమ్ముంటే ఇతర పార్టీలు ఢీకొనాలని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాకలో ఆయన నామినేషన్ వేసిన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఉన్నదంతా నాడు దివంగత నేత ముత్యంరెడ్డి హయాంలో చేసిన అభివృద్ధే నేటికీ కనిపిస్తుందన్నారు. గత నాలుగు నెలలుగా 160 గ్రామాలు పర్యటించి ప్రతి గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నానని, ఇప్పటికే మండల వ్యాప్తంగా డిక్లరేషన్‌లు సైతం ప్రకటించడం జరిగిందన్నారు. కావున ప్రజలు ఈసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రతి పల్లెపల్లెకు ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని, ప్రజా సేవలో ముత్యంరెడ్డి తనయుడిగా పునరంకితమవుతానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ముత్యంరెడ్డి హయాంలోనే జరిగిందని, ఇప్పటికే రెండుసార్లు అధికారమిస్తే భూములు అమ్ముతూ పాలన చేస్తున్నాడని, మరోసారి కేసీఆర్‌కు అధికారమిస్తే పూర్తిగా ప్రభుత్వ భూములు స్వాహా చేస్తాడన్నారు. బిఆర్ఎస్, బీజేపీ నాయకుల మాదిరిగా తను ఎవరి మద్దతు తీసుకోలేదని, సింహంలా సింగిల్‌గానే ప్రజల్లోకి వచ్చానని, నామినేషన్ వేశానని తనకు ప్రజలే నాయకులని, ప్రజల నిర్ణయం మేరకే పని చేస్తానన్నారు. మల్లన్నసాగర్ కాలువల్లో భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇప్పిస్తానన్న రఘునందన్‌రావు మాట తప్పారన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, రెండింటిలో ఎవరిని గెలిపించినా భవిష్యత్తులో కష్టాలు తప్పవన్నారు. అంతేకాకుండా దుబ్బాక ప్రజలు ఈసారి తనకు అవకాశమిస్తే దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా సాధించి తీసుకువస్తానన్నారు.



## ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటించాలి

**జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్**



సంగారెడ్డి, నవంబర్ 10, మనం న్యూస్: ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయాల్లో ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతోపాటు ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్, ఫామ్ 12 డి, సి విజిల్, మార్క్ కాపీ తయారీ, సువిధ అనుమతు వంటి అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ప్రతి అధికారి భారత ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటించాలని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, ఎన్నికల ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికలు అందించాలన్నారు. నామినేషన్ల స్క్రూటినీకి అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.సువిధలో అనుమతులు నిర్ణీత సమయంలోగా ఇవ్వాలన్నారు. ఎస్‌టి, ఎస్ఎస్‌టి తదితర బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## టికెట్ ఇచ్చి బి ఫామ్ మార్చారు

**-వెక్కి వెక్కి ఏడ్చిన బీజేపి అభ్యర్థి**



సంగారెడ్డి, నవంబర్ 10, మనం న్యూస్: సంగారెడ్డి రిటర్నింగ్ కార్యాలయం ముందు బీజేపి నేత రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే నిరసనకు దిగారు. శుక్రవారం విడుదలైన బీజేపి అభ్యర్థుల చివరి జాబితాలో సంగారెడ్డి నుండి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండేకు బీజేపి అధిష్టానం టికెట్ కేటాయించింది. టికెట్ ఇచ్చి బి ఫామ్ ఇవ్వలేదని సంగారెడ్డి రిటర్నింగ్ కార్యాలయం ముందు బీజేపి నేత రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే బీజేపి చీఫ్ కిషన్‌రెడ్డికి ఫోన్ చేసిమరీ వెక్కి వెక్కి ఏడ్చారు. త నకు బి ఫామ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు. చివరి జాబితాలో సంగారెడ్డి నుండి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే బీజేపి అధిష్టానం టికెట్ కేటాయించింది. అయితే టికెట్ కేటాయించినప్పటికీ బి ఫామ్ ఇవ్వలేదు. మరికాసేపట్లో నామినేషన్ ఘట్టం ముగియనుంది. నామినేషన్ వేసేందుకు మరికొంత సమయం ఉండడంతో రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే రిటర్నింగ్ కార్యాలయం ముందు నిరసనకు దిగి నామినేషన్ గడువు ముగిసేలోపు అతనికి బీజేపి అధిష్టానం బి ఫామ్ ఇస్తుందా లేదా? అనే ఉత్కంఠ నెలకొంది.

## జిల్లా అధికారులకు విద్యార్థుల దీపావళి శుభాకాంక్షలు



సంగారెడ్డి, నవంబర్ 10, మనం న్యూస్: సిద్దిపేట జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రూపేష్‌లను స్థానిక సంయుక్త పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకై అవగాహన పెంపొందించుకోవాలని, దీపావళి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశిస్తూ పండుగను ఆనందోత్సాహాల నడుమ సురక్షితంగా జరుపుకోవా లని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, అడిషనల్ ఎస్పీ అశోక్, డిఆర్ఓ నగేష్, స్కూల్ డైరెక్టర్లు రితేష్ గౌడ్, తేజస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ఫిర్యాదులు నేరుగా తెలియజేయండి

**-జహీరాబాద్, సంగారెడ్డి జనరల్ అబ్జర్వర్ పవన్‌కుమార్**



సంగారెడ్డి, నవంబర్ 10, మనం న్యూస్: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జహీరాబాద్, సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఫిర్యాదులేవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ పవన్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓడిఎఫ్ ఫ్యాక్టరీలోని ఇన్‌స్పెక్షన్ బంగ్లా యమునా గెస్ట్‌హౌజ్‌లో తాను బస చేస్తున్నానని, రెండు నియోజకవర్గాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులుంటే నేరుగా తనను సంప్రదించవచ్చని, లేదా 87121 92115 నెంబర్‌పై సంప్రదించాలని తెలిపారు.

## బిఎస్పీ అభ్యర్థిగా కొల్కూరు ప్రవీణ్‌కుమార్ నామినేషన్




సంగారెడ్డి, నవంబర్ 10, మనం న్యూస్: సంగారెడ్డి బిఎస్పీ పార్టీ అభ్యర్థిగా కొల్కూరు ప్రవీణ్‌కుమార్ కురుమ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే అది బిఎస్పీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల కోసం వారు ఆర్థికంగా స్థిరపడడానికి బిఎస్పీ పఅనేక సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. నియోజకవర్గంలో బిఎస్పీ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధికై ఎల్లవేళలా పోరాడుతానన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పు బిఎస్పీతోనే సాధ్యమన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ గెలుపు ఖాయం

**-పదవి లేకపోయినా ప్రజల కోసం పని చేశారు**

**-ఆదరించండి.. ఆశీర్వదించండి**



కొండాపూర్, నవంబర్ 10, మనం న్యూస్: పదవి లేకపోయినా నిత్యం ప్రజల కోసం పని చేసిన సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను ప్రజలు ఆదరించి గెలిపిస్తారని, ఈసారి ఎన్నికల్లో ప్రభాకర్ గెలుపు ఖాయమని కొండాపూర్ మండల వాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గిర్మాపూర్, తొగర్‌పల్లి, అలియాబాద్, గారకుర్తి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పేదలకు, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, అందులో భాగంగానే సంగారెడ్డి నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లలో ప్రజల మధ్య ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని పని చేయడం జరిగిందన్నారు. కరోనాతోపాటు ఇతర సమయాల్లోనూ ప్రజల వెంటే నిలిచానన్నారు. తన సేవలను గుర్తించి సీఎం కేసీఆర్ అవకాశం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, కావున ప్రజలంతా ఈసారి తమ ఓటును కారు గుర్తుకు వేసి తన ను భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు , సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జిల్లా నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, డా. శ్రీహరి, కో ఆర్డినేటర్ పట్నం మాణిక్యం, సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు బలిజ గూడ నగేష్, ఉప సర్పంచ్ రామప్ప, తొగరపల్లి గ్రామాధ్యక్షులు రవి, సర్పంచ్ మౌనిక శ్రీధర్‌రెడ్డి, ఎంపిటిసి సంతోష్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.